# ఇబ్బందికరమైన ఆటంకాలా
# లేక
# ప్రయోజనకరమైన
# తాత్కాలిక నిలుపుదలా?

### చదువుటకు నియమించినవి #17

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు.[1]
- A. మూడవ పస్కా (యోహాను 6:4; 7:1 చూడు).
- B. పారంపర్యాన్ని నిర్లక్ష్యపెట్టినందుకు దూషణ (మత్తయి 15:1-20; మార్కు 7:1-23).
- C. హేరోదు భూ భాగం నుండి తొలిగి పోవుట (మత్తయి 15:21; మార్కు 7:24).
- D. కనాను స్త్రీ కుమార్తెను బాగుచేయుట (మత్తయి 15:22-28; మార్కు 7:25-30).
- E. హేరోదు భూ భాగానికి దూరముగా నుండుట (మత్తయి 15:29; మార్కు 7:31).
- F. చెవిటివానినీ, అనేకులనూ స్వస్థపరచుట (మత్తయి 15:30, 31; మార్కు 7:32-37).
- G. 4000 మంది పురుషులకు ఆహారం పెట్టుట (మత్తయి 15:32-39ఎ; మార్కు 8:1-9).

## పరిచయం

అంతరాయాలను నేను సరిగా నిర్వహించలేను. ప్రతి దినాన్ని నేను ప్లాన్ చేసికొంటాను. ప్రతి వారము, నెల, సంవత్సరము ప్లాన్ చేసికోవాలని నేను అనుకుంటాను. నేను ఏమి చేయాలో నాకు తెలుసు. నా పని ముగించడానికి రమారమి ఎంత సమయం పట్టుతుందో కూడా తెలుసు. ఆటంకాలు లేక అంతరాయాలకు నా కార్యకలాపాల్లో చోటుండదు. గనుక అంతరాయాలు కలిగినప్పుడు - అవి తప్పక వస్తాయి - అవి నన్ను విసిగించుతుంటాయి.

నేనును 40 సంవత్సరాలు ఫుల్ టైమ్ ప్రీచర్‌గా ఉన్నా, ప్రత్యేకంగా నేను దీనితో

సతమతమౌతునే ఉన్నాను. సువార్తికులమీద ఉన్న పుస్తకాలు అనుదిన కార్యక్రమాల్లో అంతరాయాలకు కొంత సమయం కేటాయించాలని చెప్తున్నాయి. మనం ప్లాన్ చేసికొన్నవాటికంటె అంతరాయాలే కొన్నిసార్లు ప్రభువుకొరకు ఎక్కువ ఫలితాలు తెస్తాయని ఆ రచయితలు అంటున్నారు. ఇది నిజమని ఎరిగికూడా, అనుదినము ఎక్కువ చేయాలని నేను ఏర్పరచుకొంటాను – మరియు నాకు అంతరాయం కలిగినప్పుడు బాధపడు తుంటాను.

ఈ పాఠంలో, అంతరాయాల మధ్య ప్రభువు ఎలా మసలుకున్నారో చూద్దాం. జీవాహారమును గూర్చిన ప్రసంగం తరువాత అనేకులు ఆయనను విడిచి మరెన్నడును ఆయనను వెంబడింపలేదు అనేది నీకు జ్ఞాపకం ఉండవచ్చు (యోహాను 6:66; KJV). ఆ సమయం నుండి, క్రీస్తు తానులేని కాలం కొరకు తన శిష్యులను సిద్ధపరచుచుండెను. నియమించబడిన లేఖనాలను నీవు చదువుతూ ఉండగా, గలిలయనుండి ప్రభువు మాటి మాటికి తొలిగిపోవడం కన్పిస్తుంది. అందుకు తన శత్రువులనుండి తొలిగిపోవడం ఒక కారణమై యుంటుంది. తన అపొస్తలులతో ప్రత్యేకించి కొంత కాలం గడపడం రెండవ కారణం. ఏదియెలాగున్నా, ఆ ప్రయోజనం సాధించడంలో ఆటంకం కలుగుతూనే ఉంది. ఆయన అటు శత్రువుల వలనను యిటు స్నేహితుల వలనను ఆటంకపరచబడుతున్నారు. ఆలాటి ఇబ్బందికరమైన ఆటంకాలను ప్రయోజనకరంగా ఎలా మలచుకోవాలో ఈ పాఠంలో చదువుదాం.

## విమర్శవలన కలిగిన ఆటంకం

### (మత్తయి 15:1-20; మార్కు 7:1-23; యోహాను 6:4; 7:1 చూడు)

అయిదు వేలమందికి ఆహారం పెట్టడాన్ని గూర్చి యోహాను చెప్పినప్పుడు, అతడిలా వ్రాశాడు: "అప్పుడు పస్కా అను యూదుల పండుగ సమీపించెను" (యోహాను 6:4). "యూదుల పండుగ" అని యోహాను 5:1లో ఉన్నది పస్కాపండుగయే అయ్యున్నట్టయితే, 6:4లో ప్రస్తావించబడింది యోహాను రచనలో మూడవ పస్కాపండుగైయుంటుంది.

యోహాను 6:4లోని పండుగకు ప్రభువు హాజరుకానిది ప్రధానంగా యోహాను 7:1ను బట్టియని అనేక మంది రచయితలు నమ్ముతారు. అక్కడ యిలా వ్రాయబడింది: "అటు తరువాత యూదులు ఆయనను చంప వెదకినందున యేసు యూదయాలో సంచరించక గలిలయలో సంచరించుచుండెను" ప్రభువు ఆ పండుగకు హాజరైయు న్నట్టయితే – నేను హాజరయ్యాడనుకుంటాను.[2] ఆయన బహు నెమ్మదిగాను ఎరుగకుండగను హాజరైయుండాలి.[3] యోహాను 7:10తో పోల్చి చూడు. ఆ పస్కా పండుగకు సంబంధించి యెరూషలేములో ఏ సంభవము జరిగినట్టు మనకు రికార్డులేదు.

మన సీరీస్‌కు సంబంధించినంతమట్టుకు, యోహాను 6:4లోని పస్కాపండుగను సూచించడం, క్రీస్తు జీవితంలోని కాలక్రమాన్ని గుర్తించడానికి ఉద్దేశించబడింది. ఆ పస్కా పండుగనుండి, తిరిగి ఆరు మాసాలు గడిచేవరకు, గొప్ప గలిలయ పరిచర్య యొక్క చివరి వేదిక ఉంది.[4] ఈ వేదిక ఈ ప్రాంతం నుండి తొలిగిపోతూ వస్తున్న వరుసగా కన్పిస్తుంది.

**అభ్యంతరకరమైన ఆటంకం**

మన పాఠం ఆరంభించగా, గలిలయలో ప్రభువు బోధిస్తున్నారు. యెరూషలేము నుండి[5] శాస్త్రులు పరిసయ్యుల కమిటీ ఒకటి వచ్చింది. క్రీస్తును ఆటంకపరచడానికి వారు వెనుకాడలేదు. దీనికి సంబంధించి మార్కు 7:1లో ఆయన "చుట్టు కూడినట్టు" చెప్పబడింది. జనసమూహాలను నెట్టుకొంటూవచ్చి వారు ఆయన చుట్టు పోగై, ఆయన ముఖం మీద కేకలు వేస్తున్నట్టు నేను చూడగలను. ఈ సారి వారికొక క్రొత్త నేరం కన్పించిందట: ఆయన శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనం చేస్తున్నారట. అందును బట్టి వారు పెద్దల పారంపర్యాచారాన్ని మీరుతున్నారట. మోషే ధర్మశాస్త్రం ఎంత పవిత్రమైనదో ఆ ఆచారాలు వారికి అంతే పవిత్రమైనవి.

**ప్రయోజనకరమైన నిలుపుదల**

మనుష్యుల పారంపర్యాచారాల మీద అవసరమైన పాఠాన్ని బోధించే అవకాశంగా ఉపయోగించుకొని, అభ్యంతరకరమైన ఆటంకాన్ని ప్రయోజనకరమైన ఆటంకంగా క్రీస్తు మార్చివేశారు. దైవ ప్రేరేపితం కాని పారంపర్యాల్లో ఉండే తీవ్రమైన అపాయాన్ని గూర్చి ఆయన తనపై నిందమోపజూచిన వారిని హెచ్చరించారు. ఆలాటి పారంపర్యాలు "మనుష్యులు కల్పించిన పద్ధతుల"ని ఆయన నొక్కి పలికారు (మార్కు 7:7). ఈ విషయాన్ని మనుష్యుల పారంపర్యము నిమిత్తము "దేవునికి సమర్పించే" ప్రాచీన మానవ (మత్తయి 15:3) పారంపర్యంలోని తప్పును ఆయన ఎత్తిచూపి వివరించారు (మార్కు 7:11; మత్తయి 15:5). దేవార్పితమనే మాటతో తల్లిదండ్రులకు చేయవలసిన ప్రత్యుపకారం చేయవద్దన్న పరిసయ్యుల పారంపర్యం తప్పని ఆయన ఖండించారు.[6]

తరువాత ఆయన జన సమూహము తట్టుతిరిగి, చేతులు కడుగుకొని భోజనం చేయడం ఎంత పరిశుద్ధమైన పారంపరంగా తలంచబడినా, దానిలోని ప్రాథమికమైన సూత్రం లోపం కలిగిందంటూ ఆయన యిలా తెలిపారు: "నోటపడునది మనుష్యుని అపవిత్రపరచదు గాని నోటినుండి వచ్చునదియే మనుష్యుని అపవిత్రపరచును" (మత్తయి 15:11). ఇది ఆరోగ్యానికి సంబంధించిన సంగతి కాదు, అది వారి కర్మకాండకు సంబంధించిన అపవిత్రత. తరువాత పేతురు వివరణను కోరాడు, ప్రభువు అతనికి యిలా బదులిచ్చారు,

> నోటిలోనికి పోవునదంతయు కడుపులోపడి బహిర్భూమిలో విడువబడును గాని నోటనుండి బయటికి వచ్చునది హృదయములో నుండి వచ్చును; ఇవే మనుష్యుని అపవిత్రపరచునవని మీరు గ్రహింపరా?[7] దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు అబద్ధసాక్ష్యములు దేవదూషణలు హృదయములో నుండియే వచ్చును. ఇవే మనుష్యుని అపవిత్రపరచును గాని చేతులు కడుగుకొనక భోజనము చేయుట మనుష్యుని అపవిత్రపరచదని చెప్పెను (మత్తయి 15:17-20).

చివరకు ప్రభువు తన శిష్యులతో ఒంటరిగా ఉండి, ఆయన వారికి బోధించారు. పరిసయ్యులను గూర్చి జాగ్రత్తగా ఉండుడని ఆయన వారిని హెచ్చరించారు. పరిసయ్యు

లను (వారి బోధను) తన తండ్రి నాటని మొక్కలని అభివర్ణించారు (మత్తయి 15:13). గుడ్డివారిని నడిపించే[8] గుడ్డి నాయకులని ఆయన వారిని పోల్చారు.[9] ఇవి అవసరమైన పాఠాలే –ఈ పాఠాలు అంతరాయం కలిగించిన దాని నుండి వచ్చాయి.

ప్రభువు కొరకు చేయ నీవు ఏది ప్రారంభించినా, నీవు విమర్శింపబడడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. విమర్శింపబడకుండ ఉండాలంటే, ఏమీచేయకుండ, ఏమైయుండ కుండ ఉండడమేనని ఒక వ్యక్తి అన్నాడు. నీవు నీకు చేతైన దానిని చేసేటప్పుడు, విమర్శచేత నీవు ఆటంకపరచబడినట్టయితే, నీవు పలురకాలుగా ప్రత్యుత్తరమియ్యవచ్చు: నీవు విచారపడవచ్చు. అనేకులు ఆలాగే చేస్తారు; నీవు మానుకోవచ్చు – కొందరు అలా చేస్తారు లేక నీవు దానిలోనుండి శ్రేష్ఠమైన దాన్ని తేవచ్చు– క్రీస్తువలే.

నీ మార్గంలోనికి విమర్శలు వచ్చినప్పుడు, దానిలో ఏమైన సత్యముందేమో ముందుగా పరిశీలించు (నా అనుభవంలో, తరచుగా అందులో నిజముంది). తరువాత, జవాబో లేక వివరణయో పనికి వస్తుందేమో ఆలోచించు. చివరిగా, ప్రభువు కొరకు నీకు చేతనైనంతమట్టుకు చేయడానికి సాగిపో. నీవు ఈ విధంగా చేసావంటే మాత్రం – ఇబ్బందికరమైన ఆటంకాన్ని ప్రయోజనకరమైన అవకాశంగా వినియోగించుకోవచ్చు.

## ఒక కేకచే అంతరాయం కలగడం
## (మత్తయి 15:21-28; మార్కు 7:24-30)

తన శత్రువులతో సంఘర్షణపడిన తరువాత, "యేసు అక్కడనుండి బయలుదేరి తూరు సీదోనుల ప్రాంతములకు" వెళ్లాడు (15:21). పరిసయ్యుల యొద్దనుండి తొలిగిపోవాలని ఆయన అలా చేసినట్టు ముందుగానే చెప్పుకున్నాం. కాని క్రీస్తు యొక్క ఉద్దేశం ఆ పన్నిద్దరితో ఒంటరిగా ఉండాలని,[10] తన శత్రువుల విరోధం ఎక్కువయ్యేకొలది, తన విరోధులు ఆయనను చంపే దినం కొరకు ఆయన తన శిష్యులను సిద్ధపరచడం మరి ఎక్కువైన అవసరతగా ఆయన చూచారు.

మనం ఎరిగినంత మట్టుకు, పరభూమిలో ఆయన కాలు పెట్టింది యిదే తొలిసారి. ప్రాచీన ఫెనీకే దేశంలో తూరు సీదోనులనేవి తీర ప్రాంత పట్టణాలైయున్నాయి.[11] ఫెనీకే మధ్యదరా సముద్రానికి ఈశాన్యపు మూలలో ఉంది. గలిలయకు అది వాయవ్యంగా ఉంది. క్రీస్తు ప్రభువు దినాల్లో అది సిరియా అనే రోమా రాష్ట్రానికి చెందినదైయుంది.

### ఇబ్బందికరమైన ఆటంకం

ఆయన తూరు ప్రాంతానికి వచ్చినప్పుడు, "యొక ఇంట ప్రవేశించి, ఆ సంగతి ఎవనికి తెలియకుండవలెనని కోరెను గాని ఆయన మరుగైయుండలేక పోయెను" (మార్కు 7:24). క్రీస్తు పరిచర్య సమాచారము తూరు, సీదోనుల ప్రాంతానికి కూడా చేరుకున్నట్టు ముందు పాఠంలో మనం చూచాం. (మార్కు 3:8). గనుక ఆయన సహాయం కోరి ఒక వ్యక్తి రావడం జరిగింది: "అపవిత్రాత్మ పట్టిన చిన్నకుమార్తెగల యొక స్త్రీ ఆయనను గూర్చి విని, వెంటనే వచ్చి ఆయన పాదముల మీదపడెను. ఆ స్త్రీ సురోఫెనికయ

వంశమందు పుట్టిన గ్రీకు[12] దేశస్థురాలు" (మార్కు 7:25, 26ఎ). సురోఫెనికయ అనేది సిరియా రాష్ట్రంలోని తక్కిన పౌరులను ఫెనీకేయుల నుండి వేరుచేస్తుంది.

"ప్రభువా, దావీదు కుమారుడా, నన్ను కరుణింపుము" అని ఆ స్త్రీ కేకవేసింది (మత్తయి 15:22ఎ). "దావీదు కుమారుడా" అనేది ఇశ్రాయేలీయుల మెస్సీయా పదం. యూదుల నిరీక్షణ తమ చుట్టు ప్రక్కల దేశాలలోనికి ప్రాకింది.[13] "నా కుమార్తె దయ్యముపట్టి చాలా బాధపడుచున్న"దని ఆమె క్రీస్తుకు విన్నవించుకుంది (మత్తయి 15:22బి). "తన కుమార్తెలో నుండి ఆ దయ్యమును వెళ్లగొట్టుమని ఆయనను వేడు" కొంటూ ఉంది (మార్కు 7:26బి). మత్తయి ప్రకారం, ఆమె కేకలు వేయుచున్నది (మత్తయి 15:23). ఆమె పట్టుదల కలిగిన తల్లి. ఆమె చిన్న కుమార్తెకు సహాయం కావాలి. ఆ సంగతి ప్రతివారికి తెలియాలని ఆమె కోరిక. నీకు ఒక చిన్నబిడ్డ ఉండి, ఆ బిడ్డకు తీవ్రమైన అస్వస్థత ఉంటే, అప్పుడు ఆమెను నీవు అర్థం చేసికోగలవు.

**ప్రయోజనకరమైన నిలుపుదల**

ఆ స్త్రీకిని ప్రభువైన యేసునకును మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు సువార్త రచనలలోనే బహు వింతైన ప్రదర్శనగా కన్పిస్తుంటాయి. పైకి మాత్రం క్రీస్తు ఆమెను కావాలనే అనుమానిస్తున్నట్టు కన్పిస్తుంది. తొలిగా, ఆయన ఆమెను అలక్ష్యం చేసినట్టు కన్పించారు. ఆయన శిష్యులు ఆమెను పంపివేయమంటున్నారు[14] (మత్తయి 15:23). చివరిగా, ఆయన ఆమెతో మాట్లాడినప్పుడు, "ఇశ్రాయేలులో నశించిన గొఱ్ఱెలయొద్దకే నేను పంపబడియున్నానని" ఆయన అన్నారు (మత్తయి 15:24).

అత్యవసరంలో ఉన్న తల్లి దేనిని లెక్కపెట్ట లేదు. "ప్రభువా, సహాయము చేయు" మంటూ ఆమె వెంటపడింది (మత్తయి 15:25) "– పిల్లలు మొదట[15] తృప్తి పొందవలెను; పిల్లల రొట్టె తీసికొని కుక్కపిల్లలకు వేయుట యుక్తముకాద"ని ఆయన ఆమెతో అన్నారు (మార్కు 7:27). "పిల్లలు" అని ఈ ప్రతిపాదనలో ఉన్నది – కేవలం యూదులే – అన్యజనులు "కుక్కలుగా" పోల్చబడ్డారు. కుక్క అనిపించుకోవడం నీకు యిష్టమేనా? నేనే ఆ స్త్రీనై యుంటే, కోపగించుకొని వెళ్లిపోయేలా శోధింపబడేవాడనే! దానికి వ్యతిరేకంగా, ఆమె బహు తెలివిగా జవాబిచ్చింది: "నిజమే ప్రభువా, అయితే కుక్క పిల్లలు కూడా బల్లక్రింద ఉండి, పిల్లలు పడవేయు రొట్టె ముక్కలు తినును గదా అని ఆయనతో చెప్పెను" (మార్కు 7:27; మత్తయి 15:27).

ఈ దృశ్యాన్ని నా మనస్సులో నేను చిత్రించుకున్నప్పుడు, చిరునగవు ప్రభువు ముఖమును వ్యాపించి, ఆయన ఆమెకు యిలా బదులిచ్చారు: "అమ్మా, నీ విశ్వాసము గొప్పది; నీవు కోరినట్టే నీకు అవును గాక; దయ్యము నీ కుమార్తెను వదలిపోయిన దని" ఆమెతో చెప్పెను (మత్తయి 15:28ఎ; మార్కు 7:29). తన కుమార్తె వెంటనే బాగుపడెనని మత్తయి వ్రాశాడు (15:28బి). ఆమె యింటికి వెళ్లి పోయేసరికి, "తన కుమార్తె మంచముమీద పండుకొని యుండుటయు దయ్యము వదలిపోయి యుండుటయు చూచెను" (మార్కు 7:30). ఈ కథ అంటే నాకు యిష్టం.

ఆ కథ ఎంత నాటకీయంగా రమణీయంగా ఉందంటే, ఈ నాటికే ఎంతో ఆసక్తిని

కలిగిస్తుంది. వ్యాఖ్యాన కర్తలు ఈ మాటలను సమన్వయపరచడానికి తంటాలు పడతారు. కొందరు మాటలను ఉన్నవి ఉన్నట్టుగానే తీసికొంటారు. "ఇశ్రాయేలు యింటిలో నశించిన గొఱ్ఱెల యొద్దకు" ఆయన పంపబడిన మాట వాస్తవమే (మత్తయి 10:6). తరువాత "ఈ దొడ్డివి కాని యితర గొఱ్ఱెలు" (అన్యజనులు) కూడా ఉన్నట్టును, వాటిని కూడా తోడుకొని రావలెనన్నట్టును – అప్పుడు యూదులు అన్యజనులు మంచి కాపరి క్రింది "మంద ఒకటి" అగునట్లును ఆయన తెలియజేశారు (యోహాను 10:16).[16] తన ప్రాథమిక కార్యంనుండి, ఈ మధ్యకాలంలో, ప్రభువు తొలిగిపోడానికి యిష్టపడనట్టును కొందరు నొక్కి చెప్పారు (మత్తయి 10:5). క్రీస్తు మొదటి జవాబులో ఈ ఉద్దేశం మీద ఆయన దృష్టినిలిపినట్టు నేను నమ్ముతాను.[17] అయితే అది సంపూర్ణమైన వివరణ కాదు. గతంలో సహాయము కొరకైన ఒక అన్యుని కేకకు ప్రభువు అనుకూలంగా స్పందించారు (మత్తయి 8:5–13). పైగా, ఆయన తూరు ప్రాంతాన్ని విడిచివెళ్లినమీదట, అనేకమంది అన్యజనులను ఆయన స్వస్థపరచుతారు.[18]

ఇంతకంటె ఎక్కువగా దీన్ని నొక్కి చెప్పలేను. ప్రభువు ఎందుకు యిలా మాట్లాడారనే విషయాన్ని మనం ఆలోచన చేసేటప్పుడు, అన్యజనులపై పరపక్షద్వేషం ఆయనకున్నదనే ఆలోచనను రద్దుచేయవలసియుంటుంది. ఇతర జనముల యెడల యూదులకున్న వ్యతిరేకత ప్రభువును తాక లేదు (లూకా 2:32; మత్తయి 8:10–12; 12:18, 21 లను చూడు).

ఆ స్త్రీ వైపు క్రీస్తు ఆ మాటలను ఎలా డైరెక్ట్ చేశారో మనకు తెలియదనే వాస్తవాన్ని కొందరు నొక్కి చెప్పారు. ఆయన ఎవరితో మాట్లాడుతున్నారో, ఆ వ్యక్తి శీలాన్ని ఎరిగి ఆ పద్ధతిని ప్రభువు అనుసరించారని వారు మనకు గుర్తుచేస్తున్నారు[19] అందునుబట్టి, వారు చెప్పేదేమంటే, అది ఆయన కావాలని చేసిన సంభాషణయని వారంటారు. ఇంత కంటె కథకు ఎక్కువ సందేశముంది.

ఆ స్త్రీ మనవికి ప్రభువు ఇచ్చిన జవాబుకు మరో అవకాశాన్ని సూచింపనిమ్ము. కథ చివరిలో, ఆ స్త్రీ కుమార్తెను క్రీస్తు స్వస్థపరచినందున, ఇదే ఆయన ఉద్దేశమై యుంటుందని నేను నమ్ముతాను. పైగా, ఆ కథ అంతంలో ఆమె విశ్వాసాన్ని ఆయన మెచ్చుకొనడంతో ఆయన మాటలలోని ఉద్దేశం తెలుపుతుంది: "అమ్మా, నీ విశ్వాసము గొప్పది" (మత్తయి 15:28ఎ). బి. ఎస్. డీన్ యిలా వ్రాశాడు: "ఆమె విశ్వాసం ఎంత వినమ్రమైనది, ఎంత దృఢమైనది"[20] రెండుసార్లు మాత్రమే క్రీస్తు వ్యక్తుల విశ్వాసాన్ని మెచ్చుకున్నారు– ఈ యిద్దరు వ్యక్తులు అన్యజనులే: ఒకతె ఈ సురోఫెనికయ స్త్రీ, రెండోది రోమా శతాధిపతి (మత్తయి 7:9).

మరోవిధంగా చెప్పాలంటే, ప్రభువు యొక్క మాటలు కఠినంగా ఉన్నట్టు కన్పించడం లోని ఉద్దేశం ఆమె విశ్వాసం ఎంత గాఢంగా ఉందో శిష్యులకు కనుపర చడమైయుంది. ప్రభువుకు ఆమె హృదయం తెలుసునని మరచిపోకు (యోహాను 2:25). ఆమె విశ్వాసం కూడా ఆయనకు తెలుసు. ఈ అవకాశాన్ని ఆలోచించు. ఇబ్బందికరమైన ఆటంకాన్ని తీసికొని ప్రయోజనకరమైన నిలుపుదలగా చేయడంలో ఆయన ఈ సందర్భాన్ని వినియోగించుకొని, భవిషత్తులో వారికి కావలసిన విశ్వాసాన్ని గూర్చి ప్రభువు ఒక

పాఠాన్ని వారికి నేర్పించారు.[21] ఆ పండ్రెండుమంది ఎదుట ఉంచబడిన బాధలను ఆయన ఎరుగు (మత్తయి 10:17, 18, 21, 22, 24, 25). వారు విజయం సాధించడానికి ఒకే మార్గం, ఆ స్త్రీ కలిగియున్న విశ్వాసంవంటి విశ్వాసం కలిగియుండడమే: నిరాశను పొందనంగీకరించని విశ్వాసము కలగడానికి (1 యోహాను 5:4) ప్రతి ఒక్కరికి ఈ పాఠం కావాలి.

ఎప్పుడైనా, ఒక యోగ్యమైన పనిలో మునిగియుండవచ్చు. అప్పుడు సహాయం కోరి నీకు అంతరాయం కలిగించే పరిస్థితి ఏర్పడవచ్చు. నీ పనికి దానితో ఏ విధమైన సంబంధం లేకపోవచ్చు. అలా జరిగినప్పుడు, అలాటి అంతరాయాన్ని అవకాశంగా తీసికొని దాని సద్వినియోగం చేసికొనడానికి ఆలోచించు. ముందుగా సూచించినట్టే, నీవు అసలు ఏర్పాటు చేసికొన్నదానికంటె యిది ప్రభువుకు ఎక్కువ మహిమను తెచ్చును.

## జనుల గుంపుచే అంతరాయం కలుగుట

## (మత్తయి 15:29-31; మార్కు 7:31-37)

చివరిగా యేసును, ఆయన శిష్యులును తూరు ప్రాంతాన్ని విడిచిపోయినప్పుడు, వారు వెంటనే గలిలయకు తిరిగిరాలేదు. దానికి బదులు, హేరోదు ప్రాంతానికి దూరంగా ఉంటూ,[22] వారు ఉత్తరం సీదోనుకు సాగిపోయారు. తరువాత తూర్పుకు, పర్వతాలను దాటి యోర్దాను నదీ నీటివద్దకు, ఆ తరువాత కడకు దక్షణంగా అరణ్యప్రదేశం వచ్చేవరకు గలిలయ సముద్రపు తూర్పు తీరంగా వెళ్లారు (మార్కు 8:4). అంటే వారు తూరు ప్రాంతాన్ని విడిచి, సీదోను ద్వారా "దెకపొలి ప్రాంతము" మీదుగా గలిలయ సముద్రము నొద్దకు వచ్చారు (మార్కు 7:31).[23]

### ఇబ్బందికరమైన అంతరాయం

ప్రభువు తన గమ్యాన్ని చేరుకున్నప్పుడు, ఆయన "కొండయెక్కి అక్కడ" కూర్చున్నారు (మత్తయి 15:29). అది తన శిష్యులకు బోధించడానికే, అందులో సందేహం లేదు.[24] మరోసారి ఆయన ఆటంకపరచబడ్డారు: "బహు జనసమూహములు ఆయన యొద్దకు కుంటివారు గ్రుడ్డివారు మూగవారు అంగహీనులు మొదలైన అనేకులను తీసికొని వచ్చి ఆయన పాదములయొద్ద పడవేసిరి"[25] (మత్తయి 15:30ఎ).

దయ్యాలు పట్టిన యిద్దరిని బాగు చేస్తే, తమ దేశాన్ని విడిచిపొమ్మని ప్రజలు కోరింది దాదాపు ఈ ప్రాంతంనుండే (మార్కు 5:17). "నీయందు కనికరపడి" ప్రభువు నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియజెప్పుమని ఆయన వారిలో ఒకనికి ఆజ్ఞాపించారు (మార్కు 5:19) వెంటనే, "వాడు వెళ్లి, యేసు తనకు చేసినవన్నియు దెకపోలిలో ప్రకటింపనారంభింపగా అందరు" ఆశ్చర్యపడ్డారు (మార్కు 5:20). ఆ ప్రాంతమే యిది. ఆ మనిషియొక్క సందేశానికి కూడివచ్చిన వేలమందిలో కన్పిస్తుంది (మార్కు 8:9). ఇప్పుడు వారు ఆ ప్రాంతమంతటినుండి తరలివచ్చారు (మార్కు 8:3).

గతంలో ఆ ప్రాంతీయులు "వెళ్లి పొమ్మని" కోరారు. ఇప్పుడు జనులు "మాకు సహాయము చేయుమని" ఆయనను బతిమాలుతున్నారు.[26]

**ప్రయోజనకరమైన నిలుపుదల**

ఎడతెగని అంతరాయమువలన క్రీస్తు విసిగియుంటే, ఆయన దానిని ప్రదర్శించలేదు. ఈ సందర్భంలో, ఈ అంతరాయాన్ని ఆయన సజీవుడు సత్యదేవునివైపుకు అన్యజనుల[27] హృదయాలను మళ్లించే అవకాశంగా ప్రభువు వాడుకున్నారు. "...ఆయన వారిని స్వస్థపరచెను. మూగవారు మాట్లాడుటయును అంగహీనులు బాగుపడుటయును కుంటివారు నడుచుటయును గ్రుడ్డివారు చూచుటయును జనసమూహము చూచి ఆశ్చర్యపడి ఇశ్రాయేలు దేవుని మహిమపరచిరి"[29] (మత్తయి 15:30బి, 31).

మార్కు ఒక ప్రత్యేకమైన సంఘటనను దాఖలు చేశాడు: "చెవుడుగల నత్తివాని ఒకని ఆయన యొద్దకు తోడుకొని వచ్చిరి"[30] (మార్కు 7:32).

> సమూహములో నుండి ఆయన వానిని ఏకాంతమునకు తోడుకొనిపోయి, వాని చెవులలో తన వ్రేళ్లుపెట్టి, ఉమ్మివేసి,[31] వాని నాలుకముట్టి ఆకాశమువైపు కన్నులెత్తి నిట్టూర్పు విడిచి – ఎప్ఫతా[32] అని వానితో చెప్పెను; ఆ మాటకు తెరువబడుమని అర్థము (మార్కు 7:33, 34).

ప్రభువు తన వ్రేళ్లను అతని చెవులలో ఎందుకు పెట్టారు? ఆయన ఉమ్మివేసిన దెందుకు? వాటిని గూర్చి మనకు చెప్పలేదు. అలాటి స్వస్థతలలో అదే కార్యములు తిరిగి చేయలేదు గనుక, అవి అప్రస్తతములు. మరియు, "నిట్టూర్పు విడిచి" ఆకాశం వైపు కన్నులెత్తి అనేవి ప్రాముఖ్యమైనట్టున్నాయి: అంటే ప్రభువు యాంత్రికంగా, ఎలాటి మనో భావాలు[33] లేకుండ స్వస్థపరచలేదని వాటివలన విదితమైయుంది. శరీర, ఆత్మసంబంధమైన బాధవలన సతమతమౌతున్న ప్రతివ్యక్తిచే ఆయన హృదయం తాకబడింది. "లోకంలో ఎన్నడే వినలేని మాటలాడలేని లక్షలాది ప్రజలను గూర్చి ఆయన అలోచించినందున క్రీస్తు నిట్టూర్పు విడిచియుండవచ్చునని" ఒక రచయిత అన్నాడు.[34]

తెరవబడుమని యేసు చెప్పిన వెంటనే, "వాని చెవులు తెరువబడెను, వాని నాలుక నరముసడలి వాడు తేటగా మాటలాడుచుండెను" (మార్కు 7:35). "–ఈయన సమస్తమును బాగుగా చేసియున్నాడని"...చెప్పుకొని అపరిమితముగా ఆశ్చర్యపడిరి" (మార్కు 7:37).

కడకు ప్రభువు ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్లే సమయానికి, సువార్తను అంగీకరించే హృదయాలుగల వారినిగా ఆయన తీర్చి దిద్దారు.[35] నీవు నేను అంతరాయములకు సరిగా స్పందించగలిగినట్టయితే, మనం ప్రభువు యొక్క స్వభావాన్ని ప్రదర్శించు వారమై యుంటాం – మరియు మనకు అంతరాయం కలిగించేవారికి సువార్త ఉపదేశించడానికి యిది ద్వారాలు తెరువవచ్చు. దీన్ని గూర్చి ఆలోచించు.

## ఇబ్బందివలన ఆటంకపరచబడుట

## (మత్తయి 15:32-38; మార్కు 7:36; 8:1-9)

గతంలో, ఏమి జరిగిందో ప్రతివానికి చెప్పుమని యేసు స్వస్థతపొందిన వానికి ఆజ్ఞాపించారు (మార్కు 5:19). ఈ సారి, "– ఇది ఎవనితోను చెప్పవద్దని వారి కాజ్ఞాపించెను" (మార్కు 7:36ఎ). ఎందుకంటే, యిప్పుడు ఆయన ఉద్దేశం మారిపోయింది. ఇప్పుడు ఆయనకు తన శిష్యులతో ఒంటరిగా గడిపే కాలం కావాలి.

సాధారణంగా, ఆయన విన్నపాన్ని జనులు మనస్సున పెట్టినట్టు లేరు. ఆయన కీర్తి ఆ ప్రాంతమంతయు వ్యాపించింది. (మార్కు 7:36బి). పెద్ద "సమూహమయ్యే వరకు జనులు సమకూడుతునే" ఉన్నారు. (మార్కు 8:1ఎ). వారి సంఖ్య "స్త్రీలు పిల్లలు గాక 4000 మందికి" చేరుకుంది (మత్తయి 15:38). దాదాపు ఎనిమిది నుండి పండ్రెండు వేల మందికి దగ్గరగా ఉంటారు. వారిలో కొందరు "బహు దూరంనుండి" వచ్చిన వారున్నారు. (మార్కు 8:3).

### ఇబ్బందికరమైన అంతరాయం

మరోసారి, అంతరాయం కలిగినప్పుడు క్రీస్తు కనికరముగలవాడై యున్నారు – ఆ అంతరాయం మూడు దినాలవరకు కొనసాగినా (మత్తయి 15:32; మార్కు 8:2). ఆ మూడు దినాలను గూర్చిన వివరాలు యివ్వబడలేదు. అయినా ఆయన బోధించుతూ, స్వస్థపరచుతూ ఉన్నాడనేది సందేహంలేదు.[36]

కపెర్నహోమునుండి క్రీస్తును మునుపు వెంబడించిన వారివలెగాక,[37] ఈ జనులలో ఉన్నవారు ఆహారవస్తువులతో సంసిద్ధంగానే వచ్చినట్టున్నారు – అయితే, మూడు దినాల తరువాత – తెచ్చుకున్నయి అయిపోయినట్టున్నాయి. ఈ సందర్భంలో, అంతరాయం యొక్క రూపం మారిపోయింది: వారికి ఆహారం తప్పనిసరిగా కావలసివచ్చింది!

### ప్రయోజనకరమైన నిలుపుదల

దీని అవసరతను ఆధారంగా చేసికొని, మరల ప్రభువు ఇబ్బందికరమైన అంతరాయాన్ని ప్రయోజనకరమైన నిలుపుదలగా మార్చారు. గత పాఠాన్ని తిరిగి అమలులో పెట్టినట్టు, మొదట సమస్యను తన శిష్యుల యెదుట నిలిపారు (మత్తయి 15:32; మార్కు 8:1-3). ఇంతకు వారు చెప్పదలచుకున్నదేమంటే – "ఈ సందిగ్ధాన్ని ఎవరు తీర్చుతారో మాకు తోచలేదు" (మత్తయి 15:33; మార్కు 8:4)!

ప్రభువు అయిదువేల మందికి ఆహారం పెట్టిన సంగతిని అపొస్తలులు యింత త్వరగా మరచిపోయారంటే కొందరు వ్యాఖ్యాన కర్తలు నమ్మలేక పోతున్నారు. అయిదు వేలమందికి ఆహారం పెట్టడం నాలుగు వేలమందికి ఆహారం పెట్టడమనేవి కొంచెం తేడాతో చెప్పబడిన ఒకే సంఘటనయై యుంటుందని వారి తలంపు. ఈలాటి తీర్మానానికి ఏ విధమైన సమర్థన ఉండదు.

మొదట, మత్తయి, మార్కులు ఈ రెండు సంఘటనలను దాఖలు చేశారు. పైగా,

వారు దశాబ్దాలుగా వారికి అందింపబడిన కథలను వారు రాయలేదు. మత్తయి సాక్షిగా ఈ సంగతులను దాఖలు చేశాడు, అతడు అపొస్తలుడు గనుక, మార్కు రచన కన్నులారా చూచిన సాక్ష్యం మీద (అపొస్తలుడైన పేతురు[38] మీద అనుకో) ఆధారపడియుంది.

రెండవది, తన అపొస్తలులను గద్దించేటప్పుడు, ప్రభువైన యేసు స్వయంగా ఈ రెండు సంఘటనలను ప్రస్తావించారు (మత్తయి 16:9, 10; మార్కు 8:19, 20).

మూడవది, ఈ రెండు సంఘటనల మధ్య పోలికలున్నా, వ్యత్యాసాలు కూడా ఉన్నాయి:

1. స్థలం వ్యత్యాసముంది. అయిదు వేలమందికి ఆహారం పెట్టింది, గలిలయ సముద్రపు ఉత్తరపు కొనలో – రెండవది దక్షిణపు కొనలో.

2. జనసమూహము వ్యత్యాసమయ్యింది. మొదటిది విశేషంగా యూదులతో కూడింది; రెండవది ప్రధానంగా అన్యజనులతో కూడింది.

3. జనసమూహము యొక్క పరిమాణము వ్యత్యాసమయ్యింది – అయిదు వేలమంది పురుషులు. రెండవది (4000) నాలుగు వేలమంది.

4. సమయము వ్యత్యాసమైనది, జనులు కేవలం అక్కడ ఒక్కరోజు ఉన్నవారే; రెండవది, జనసమూహాలు అక్కడ మూడు దినములున్నారు.

5. ఆహారము యొక్క అవసరతకు వేరే కారణముంది; మొదటి జనసమూహము తమతో భోజనము తీసికొని రాలేదు. రెండవ గుంపుకు తెచ్చుకున్న సరకులు అయిపోయాయి.

6. లభ్యమైన మూలాలు వ్యత్యాసమైనవి. అయిదు రొట్టెలు చిన్న చేపలు మొదటి సారి దొరికాయి; ఏడు రొట్టెలు కొన్ని చేపలు రెండవసారివి.

7. ఉపయోగించిన సాధనములు వ్యత్యాసమైనవి. మొదటిసారి పండ్రెండు చిన్న గంపలు ఉపయోగించబడ్డాయి. ఏడు పెద్ద[39] గంపలు రెండవసారి ఉపయోగించబడ్డాయి.

ఇతర వ్యత్యాసాలు కూడా యింకా గుర్తించవచ్చు. మొదటి గుంపు పచ్చిక మీద కూర్చున్నారు (మత్తయి 14:19; మార్కు 6:39), రెండవదానిలో ప్రజలు నేలపైన కూర్చున్నారు (మత్తయి 15:35; మార్కు 8:6). మొదటి గుంపు క్రీస్తును రాజుగా చేయ ప్రయత్నించారు. రెండవ గుంపు అలాటిదేదీ తలంచ లేదు. బైబిలు దైవ ప్రేరేపితమని నమ్మే ప్రతివాడు – యివి రెండు వెవ్వేరు సంఘటనలని తీర్మానిస్తాడు. ఇది వాస్తవమైనందున, అపొస్తలుల ప్రత్యుత్తరాన్ని మనం ఎలా వివరించగలం?

వాస్తవమేమంటే – ఒక నూతన సత్యాన్ని[40] అపొస్తలులు గ్రహించడానికి సాధారణంగా ఒకటి కంటె ఎక్కువసార్లు పుట్టింది. ఏదైన క్రొత్తది నేను నేర్చుకొనకముందు తిరిగి చెప్పడం చాలా అవసరమయ్యిందని నేను అంగీకరించాలి. దీన్ని నీవు అంగీకరిస్తావో లేదోకాని, ఇది నీ విషయంలో కూడా నిజమైయుంటుంది. అదే సత్యాన్ని తన విద్యార్థులకు మరల మరల చెప్పడం (చేయడం)లో క్రీస్తు ప్రభువు ఎంత ఓపికను ప్రదర్శించియుండాలో! ఆకలి అనేది క్రీస్తుగాని ఆయన అపొస్తలులుగాని ఎరుగనిది కాదు. అద్భుతంచేసి యేసు ఆకలిని పోగొట్టలేదు (యోహాను 4:6, 8, 31 చూడు). పైగా, అయిదు వేలమందికి ఆహారం పెట్టిన తరువాత ఆ పన్నెండుమందిని ప్రభువు బలంగా గద్దించారు

(యోహాను 6:26, 27). ఈ సంగతులన్నిటిని ఆలోచిస్తుంటే, వారి జవాబు మనకు మొదట కన్పించినంత వింతైనదేమీ కాదు.

మిగిలిన కథ నీకు తెలుసు. మరోసారి, యేసు జనసమూహాన్ని అద్భుతంగా పోషించారు (మత్తయి 15:34–38; మార్కు 8:5–9). వారి ఆకలిని తీర్చడానికి మాత్రమే ఆయన ఈ పనిచేయలేదు, ఆ పండ్రెండు మందికి అవసరమైన పాఠాన్ని బోధించడానికి కూడా ఈ పని చేశారు. (దీన్ని గూర్చి మరి ఎక్కువగా తరువాత పాఠంలో చదువుకుందాం).

ప్రస్తుతానికి, యిది మాత్రం నేర్చుకో: ఆయా సందర్భాల్లో, అంతరాయాలు నీ ఉద్దేశాల నుండి తప్పించడానికి గాక, వాటికి ప్రోత్సహాన్ని యిస్తాయి. అందువలన, అంతరాయాలు కలిగినప్పుడు, నీవు ముందుగా ప్లాన్ చేసికొన్నవాటికి ఎలా సరిపోతాయో ఆలోచించుకో. నీవు ప్లాన్ చేసికొన్న దానికంటె మరి ఎక్కువగా ప్రభువు చేసినట్టు నీవు కనుగొనగలవు!

## ముగింపు

తన శిష్యులతో తాను ఒంటరిగా ఉండాలనే కోర్కెను క్రీస్తు విడిచిపెట్టలేదు. ప్రజలకు ఆహారం పెట్టిన పిమ్మట వారిని పంపివేసి, నావలో సముద్రపు పశ్చిమ దిశకు ఆయన పయనించారు (మత్తయి 15:39; మార్కు 8:9, 10) – నీవు రెండు వాస్తవాలను నిశ్చయంగా చేసికోవచ్చు. అయినా, ఎక్కువ అంతరాయాలు వస్తాయి (మత్తయి 15:39; 16:1; మార్కు 8:10, 11), మరియు క్రీస్తు వాటన్నిటిని ప్రయోజనకరమైన నిలుపుదలలుగా వినియోగించుకుంటారు.

"మనం యితర ప్లాను వేసికొంటున్నప్పుడు, ఏది సంభవిస్తుందో అదే జీవిత మంటే" అని ఒక వ్యక్తి అన్నాడు.[41] "మనం జాగరూకతతో చేసికొన్న ఏర్పాట్లకు అంతరాయం కలిగినప్పుడు ఏమి జరుగుతుందో అదే జీవితం" అని మనం చెప్పవచ్చు. అంతరాయాలు కలిగినప్పుడు – ఎక్కువ కృపగలిగియుండుటకు దేవుడు మనకు సహాయము చేయును గాక, – అవి వస్తాయి – ప్రభువైన యేసు నుండి ఇబ్బందికరమైన అంతరాయాలను ప్రయోజనకరమైన నిలుపుదలగా చేయ నేర్చుకొన దేవుడు మనకు సహాయం చేయును గాక!

## నోట్సు

దీనికి పొడవైన పేరు పెట్టాలనుకుంటే – "ఇబ్బందికరమైన అంతరాయాలను ప్రయోజనకరమైన విరామములుగా చేయుట" అని పిలువవచ్చు. దీనికి చిన్న పేరు పెట్టదలచుకొంటే "అంతరాయాలను సర్దుకుపోవడం" అనవచ్చు.

ఈ పాఠంలోని మూడు గాథలు మూడు ప్రసంగాలుగా చేసికోవచ్చు.

### గాథ 1

ఈ పాఠాన్ననుసరించి, పారంపర్యాలను ఉల్లఘించుతున్నట్టు పరిసయ్యులు యేసు

శిష్యులు నిందిస్తున్నారు. ఈ కథను ఆయా కోణాల్లో గుండ సంధింపవచ్చు. మరొక అవుట్‌లైన్ ఈ క్రింద యివ్వబడింది:

I. నేరారోపణ (మత్తయి 15:1, 2; మార్కు 7:1–5).
II. జవాబు (మత్తయి 15:3–9; మార్కు 7:6–13).
III. వర్తింపు (మత్తయి 15:10–20; మార్కు 7:14–23).

"యేసు పరిసయ్యులను దిగ్భ్రమపరచిన రోజు" అని[42] యిలాటి పాయింట్లను వినియోగించి నీవు ప్రసంగించవచ్చు:

I. మానవ పారంపర్యము దేవుని వాక్యాన్ని నిరర్థకం చేస్తాయనే యేసు బోధకు పరిసయ్యులు దిగ్భ్రమచెందారు (మత్తయి 15:3–6).
II. వెలుపలికి ముఖ్యమైనవి కావనే ఆయన బోధ వారిని దిగ్భ్రమపరచింది (7, 8 వచనాలు).
III. మానవ కల్పిత ఆరాధన వ్యర్థము అనే ఆయన బోధ వారికి దిగ్భ్రమ కలిగించింది (9 వ).
IV. చేతుల శుభ్రత కంటె హృదయపు స్థితి ఎక్కువ ప్రాముఖ్యమైనదనే ఆయన బోధ వారిని దిగ్భ్రమపరచింది (10, 11, 15–20 వచనాలు).
V. మానవ సంస్థలు నాశనమౌతాయనే ఆయన బోధ వారిని దిగ్భ్రమపరచింది (13 వ.).
VI. కేవలం నిష్కపటమే చాలదు అనే ఆయన బోధ వారిని దిగ్భ్రమపరచింది (14 వ.).[43]

ఈ కథ మీద రిచర్డ్ రోజర్స్ ఉపదేశించినప్పుడు, అంతంలో, అతడు ఆత్మ సంబంధమైన ఈ పాఠాలను సూచించాడు:

- సత్యమునకు విరోధులైన వారు తరచుగా మానవ పద్ధతులననుసరించు మతస్థులే.
- పాపానికి సాకు చెప్పి దేవుని వాక్యానికి లోబడకుండ చేసే ఏ మత సంబంధమైన విధానం విషయంలో నైనా మనం జాగ్రత్తగా ఉండాలి.
- హృదయం నుండి కాక కేవలం పెదవుల నుండివచ్చే ఆరాధన విషయమై మనం జాగ్రత్తగా ఉండాలి.
- అంతరంగ పురుషుని మనం అదుపులో ఉంచుకోగలిగినట్టియితే, బాహ్యపురుషుడు దేవుడు కోరినట్టుంటాడు. నిజమైన పరిశుద్ధత లోపలనుండి వస్తుంది.

- పారంపర్యాలనుండి దూరం కావడం కష్టం. మనలో ఉన్న ఏదో – పాత దానితో పెనవేసికొని ఏ మార్పులు చేసికోదు. పేతురు సహితం తన పాఠాలను రెండు మార్లు నేర్చుకోవలసియుంది.[44]

పరిసయ్యుల నేరారోపణ ప్రసంగాలకు ఆధారం చేసికోవచ్చు (1) ఉదాహరణకు, "కొర్బాను" అనేది "మనం చేయవలసినట్టు మన తల్లిదండ్రులకు ఎందుకు చేయం?" అనే దానికి పరిచయంగా ఉపయోగించుకోవచ్చు. "అది నిజంగా నా బాధ్యత కాదు" అని కొర్బాను సాకును మనం ఉపయోగించ వీలులేదు. (2) "వ్యర్థమైన ఆరాధనకు" యెషయాలోని వాక్యం సమాచారాన్ని యిస్తుంది. ఏ ఆరాధనయైన దేవునికి అంగీకారమే నని కొందరి భావన. దేవుని వాక్యాన్ని గౌరవించకుంటే ఆరాధన వ్యర్థమని లేఖనం ప్రకటించింది. క్రొత్త నిబంధన విధానం నుండి మనుష్యులు తొలిగిపోవడాన్ని గూర్చి ప్రసంగించవచ్చు. రెండవ పాయింటు స్థానిక సంఘానికి వర్తిస్తుంది. (3) "మనిషిని అపవిత్రపరచునదేది?" అనే దానిమీద మత్తయి 15:18–20ఎ, మార్కు 7:20–23లోని క్రీస్తు మాటలనుండి ప్రసంగించవచ్చు.

**గాథ 2**

సురోఫెనికే స్త్రీ గాథ ఒక గొప్ప ప్రసంగాన్ని యివ్వగలదు. ఈ పాఠంలో సూచించినట్టు నేను ఈ కథను యిష్టపడతాను. ఆ స్త్రీ విశ్వాసాన్ని ప్రభువు వెలుపలికి తెచ్చిన తీరులో – ఆ విశ్వాసాన్ని ఆమె ప్రదర్శించిన విధానాన్ని ప్రసంగంగా చేయవచ్చు.

**గాథ 3**

నాలుగు వేలమందికి ఆహారం పెట్టే సంఘటన 5000 మందికి ఆహారం పెట్టిన దాని వెనుక మరుగుపడింది. దీని మీద ప్రసంగం చేయదలచుకొంటే – దానికి దీనికి ఒకే విధమైన పాయింట్లు సరిపోతాయి.

**మరొక అవకాశం**

మార్కు 7:37 ప్రతిపాదన నుండి ప్రసంగాలు చేయబడ్డాయి. "ఈయన సమస్తమును మంచిగా చేసియున్నాడు." ప్రభువు ఎల్లప్పుడు బాగుగా చేసేవారే. నీవు నొక్కి చెప్పదలచుకొన్న విషయాలను తీసికో. ఆయన సృష్టిలో ఆయన అంతా మంచిని చేసారు, వివాహమును, కుటుంబమును స్థాపించుటలో ఆయన బాగుగా చేసియున్నాడు. బైబిలును ప్రసాదించుటలో ఆయన బాగుగా చేసియున్నాడు; మన కొరకు మరణించునట్టు ఈ లోకానికి వచ్చుటలో బాగుగా చేసియున్నారు. రక్షణ షరత్తులను అనుగ్రహించుటలో బాగుగా చేసియున్నారు; సంఘమును స్థాపించుటలో ఆయన బాగుగా చేసియున్నాడు, వగైరాలు.

## సూచనలు

[1]ప్రాథమికంగా, ఈ కాలంలోని సంభవాలను మత్తయి, మార్కులు మాత్రమే దాఖలు చేశారు. [2]యోహాను 7:1 యోహాను 6:4తో అంతగా జతకూడదు. పర్ణశాలల పండుగకు ప్రభువు అప్పుడే వెళ్లనని తన సహోదరులకు చెప్పుకున్న సంగతి యిక్కడ పరిచయం చేయబడింది. [3]పండుగ సమయంలో "సామాన్యుడుగా" ఉన్నాడు అనేది మా ప్రాంతపు వాడుకే. [4]"క్రీస్తు జీవితం, భాగం1లో"ని 20వ పేజీలోని చార్టును రివ్యూ చేయకోరవచ్చు. [5]వివరాలకోసం తరువాత ప్రసంగంలో చూడు. [6]మనకు తెలిసినంతమట్టుకు పరిసయ్యులు ఈ నేరారోపణను ప్రభువుమీదను, ఆయన శిష్యుల మీదను మరెన్నడు ఉపయోగించినట్టు కన్పించదు. [7]పరిసయ్యులను గూర్చి ప్రభువు తన శిష్యులను హెచ్చరించడం తరువాత పాఠంలో చూడవచ్చు (మత్తయి 15:39–16:12; మార్కు 8:10–21). [8]ప్రభువు ఈ ఉపమానాన్ని ముందు ఉపయోగించారు (లూకా 6:39). ఆయన మరల దాన్ని ఉపయోగించారు (మత్తయి 23:16, 24). [9]"పరిసయ్యులు అభ్యంతరపడినప్పుడు" అనే పాఠాన్ని చూడు. [10]సువార్త ప్రకటనకు ప్రభువు ఫెనీకే వెళ్లినట్టు కొందరు రచయితలు సూచించారు. కాని మార్కు 7:24; మత్తయి 15:24 యిది వాస్తవం కాదని సూచిస్తున్నాయి.

[11]తూరు, ఫినీకేలు ప్రాచీన యూదుల చరిత్రలో మేలుగాను, కీడుగాను పని చేశాయి. [12]ఆది భాషలో "గ్రీకులు" అని ఉంది. "గ్రీకులు" అనేది క్రొత్త నిబంధనలో తరచుగా అన్యజనులకు ఉపయోగింపబడింది. [13]యోహాను 4:25లో "మెస్సీయ" అనే పదాన్ని సమరయ స్త్రీ ఉపయోగించిన దానితో పోల్చు. [14]మత్తయి 15:24 వెలుగులో – ఆమెకు ఏమి కావాలో దాన్ని (మత్తయి 14:15) యిచ్చి పంపివేయుమని వారు సలహాయిచ్చినట్టు అనిపిస్తుంది. [15]"మొదట" అనేది తరువాత అన్యజనులకు అవకాశమున్నట్టు సూచిస్తుంది. అది వాస్తవమే. [16]క్రీస్తు గ్రేట్ కమిషన్ యిచ్చినప్పుడు యిది జరిగింది (మత్తయి 28:18–20; మార్కు 16:15, 16). [17]ఫెనీకేలో ఏమి చేయాలని ప్రభువు ఉద్దేశించారో దానిచే అంతరాయం కలిగేలా ప్రజలు వారి విన్నపములతో ఆయన చుట్టు మూగియుండవచ్చు. [18]కావలసిన వివరాలు తరువాత "గుంపుచే  ఆటంకపరచబడే" అనే పాఠంలో చూడవచ్చు. [19]యోహాను 3లో యూదా నాయకులతోను, యోహాను 4లో సమరయ స్త్రీతోను ఆయన అనుసరించిన విధానం యొక్క తారతమ్యాన్ని చూడు. [20]బి. ఎస్. డీన్‌గారి "బైబిలు చరిత్ర యొక్క సంక్షిప్త వర్ణనను" చూడు.

[21]అన్యజనునికి ప్రభువు సహాయం చేసిన ప్రతిసారి యూదేతరుల యందును దేవుడు శ్రద్ధగలిగియున్నట్టు సూచిస్తుంది. [22]ఈ కాలంలో, క్రీస్తు హేరోదు భూభాగాన్ని తొలిగిపోతున్నాడనేది  ముఖ్యం. అది రెండవసారి, మూడవసారి అనేది ప్రాముఖ్యం కాదు. [23]దెకపొలిని దేశపటంలో చూడు. [24]ఆ దినాల్లో కూర్చుండడమనేది ఉపదేశించే పొజిషన్ అయ్యింది (మత్తయి 5:1, 2). [25]ఆయన పాదములయొద్ద పడవేసిరి అనేది అలక్ష్యంతో కాదు. [26]మా తీరాన్ని వదలిపో అన్నవారే మా రోగులను బాగు చేయి అన్నారు. [27]ఇంతకు ముందు జనసమూహంకంటె వీరు వ్యత్యాసమైన గుంపైయున్నారు. – ముందు గుంపు ఎక్కువగా యూదులు. ఈ గుంపు ఎక్కువగా అన్యజనులు. [28]"చేతులు కాళ్లు లేని వాళ్ళకు క్రొత్తవి వచ్చాయని" The Living Bible అంటుంది. నేటి స్వస్థత కూటాలకు – కాళ్లు చేతులు లేని వారిని తీసికొని పోతే ఏమి జరుగుతుందో ఊహించు. [29]"ఇశ్రాయేలు దేవుని" అనే ప్రయోగంలోనే ఆ జనసమూహము అన్యజనులతో కూడినదని రుజువౌతుంది. [30]ఆ మనుష్యుడు మాట్లాడలేక పోడానికి కారణం వినికిడి సమస్య మాత్రమే కాదు. "నాలుక సమస్య" కూడ ఉండియుండాలని మార్కు 7:35 అంటుంది.

[31]గ్రీకులో అక్షరార్థంగా "ఉమ్మివేయుట అని ఉంది." [32]ఇది అరామి పదం. [33]"అతని స్వస్థత శక్తిని స్వయం పై మానికుని పై ఉంచలేదు" అని మా ప్రాంతంలో అంటారు. [34]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 403. McGarvey's reference was to Frederic W. Farrar, *The Life of Christ* (New York: Cassell & Co., 1885), 229-30. [35]యెరూషలేమునుండి సంఘము చెదరిపోయినప్పుడు (అపొ. 8:1–4), పాలస్తీనా చుట్టు నున్న ప్రాంతమంతటికి క్రైస్తవులు వెళ్లారు (అపొ. 8:2, 5; 11:19). అప్పుడు హృదయాల్లో అనేకములు వాక్యాన్ని అంగీకరించడానికి కారణం – బాప్తిస్మమిచ్చు యోహాను, ప్రభువైన యేసు, ఆయన అపొస్తలులు ముందుగా చేసిన పరిచర్యవలననే. [36]ముందు 5000 మందితో అయన చేసిన దానిని దీనితో పోల్చు (మార్కు 6:34; మత్తయి 14:14). [37]మత్తయి 14:13, 14; మార్కు 6:32–34; లూకా 9:10, 11లను చదువు. ఈ వచనాల మీద కామెంట్లను రివ్యూ చేయి. [38]"క్రీస్తు జీవితం, భాగం 1ని" రివ్యూ చేయి. [39]రెండవ సారి భోజనం పెట్టినప్పుడు "గంపకు" మరొక గ్రీకు పదం వాడబడింది. దీనికి అర్థం "పెద్ద బుట్ట" అని అర్థం. కొన్ని సార్లు ఒక మనిషిని ముంచివేయగలిగినంత పెద్దగంపలుంటాయి. [40]J. W. McGarvey యిలా అన్నాడు: "గత అనుభవమున్నా, అద్భుతాన్ని ఎదురుచూడ లేకపోయింది, ఇశ్రాయేలు

చరిత్రలోను మరియు పన్నిద్దరిలోను సాధారణమైన సంభవమే [సంఖ్యా. 11:21–23; కీర్తన. 78:19, 20]" (McGarvey and Pendleton, 405).

[41]Robert Lawrence Balzer, quoted in Leonard Louis Levinson, *Webster's Unafraid Dictionary* (New York: Collier Books, 1967), 138. [42]"పరిసయ్యులు అభ్యంతరపడినప్పుడు" అనే పాఠాన్ని చూడు. [43]Adapted from Alger Fitch, *Preaching Christ* (Joplin, Mo.: College Press, 1992), 79. [44]Richard Rogers, *Behold Your King* (*Book of Matthew*) (Lubbock, Tex.: Sunset Study Series, n.d.), 19.

---

## మన కందరికి కావలసినది

మనమందరము దేవుని కృపను పొందినవారమే. ఇక్కడ మనం మూడు లేఖన భాగాలను గూర్చి ఆలోచించాలి:

- నీవు పొందకుండ నీకు కలిగినదేమి? (1 కొరింథీ. 4:7).
- నేనేమైయున్నానో అది దేవుని కృపవలనైయున్నాను (1 కొరింథీ. 15:10ఎ).
- "అయినను … నేను కాను, నాకు తోడైయున్న దేవుని కృపయే" (1 కొరింథీ. 15:10బి).

దేవుని కృపకు మనము కృతజ్ఞతా స్తుతులు చెల్లించుదాం – ప్రేమతో కృతజ్ఞతతో దానికి జవాబు చెప్ప తీర్మానించుకో (రోమా 2:4; 1 యోహాను 5:3). దేవుని కృప వలన కాకపోతే, మనలో ఎవడును రక్షింపబడడు (ఎఫెసీ. 2:8, 9)!